




ESTD: 1999

www.voodayam.com

# ఉదయం








ఖమ్మం | 14-03-2026 శనివారం | సంపుటి : 13 | సంచిక : 245 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on


# మూసీపై వెనకడుగులేదు

## హైదరాబాద్‌ను కాపాడుకోవాలంటే మూసీ ప్రక్షాళన తప్పదు



- నగరానికి మూసీ నది లైఫ్‌లైన్
- మూసీ నదిపై 30 ఏళ్లుగా మంచి పాలసీ ఏదీ లేదు
- మేం ఉత్తమ విధానాన్ని ఎంచుకుంటున్నాం
- ప్రతిపక్షాలు ఎందుకు వద్దంటున్నాయో అర్థం కావడం లేదు

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ మహా నగరాన్ని అన్ని విధాలుగా కాపాడుకోవాలంటే మూసీ నది ప్రక్షాళన తప్పనిసరి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాబోయే రోజుల్లో 2 కోట్ల జనాభాకు చేరుకునే ఈ నగరానికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలంటే ఉత్తమమైన కార్యాచరణ ప్రణాళికను అనుసరించాలని చెప్పారు. తెలంగాణకు ఆయువుపట్టైన హైదరాబాద్ నగరం ఆర్థికంగా, పర్యావరణ పరంగా, సాంస్కృతిక పరంగా, వారసత్వ పరంగా మరింత ఎత్తుకు ఎదగాలంటే జీవరేఖగా ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపజేయాలని అభిలషించారు. ఇందుకోసం తాను 2 ఏండ్ల నుంచి నిరంతరం అధ్యయనం చేస్తున్నానని, అనేక మంది నిపుణులతో చర్చిస్తున్నాని సీఎం తెలిపారు.

గండిపేట నుంచి బాపూఘాట్ వరకు మూసీ నదిని తొలిదశలో 7 వేల కోట్ల రూపాయలతో శుద్ధి చేసి సుందరీకరించనుంది. 21 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాంతాన్ని తొలి ఫేజ్‌లో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్ విడుదలైంది. ఈ మేరకు అధికారులు శుక్రవారం జరిగిన రివర్ మూసీ రిజునివేషన్ కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎం.డి. ఈ వెంకట నర్సింహారెడ్డి మూసీ పునరుద్ధరణ వివరాలను ప్రజంటేషన్ గా ఇచ్చారు. 5 జోన్లుగా విభజించి నగరంలో గండిపేట నుంచి మొదలై గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవునా ప్రవహించే మూసీ నదిని సుందరీకరణ నిమిత్తం 5 జోన్లుగా విభజించారు.

అంతర్జాతీయ కంపెనీలైన మెన్ హార్ట్, క్యుష్‌మాన్ ఆండ్ వేక్ ఫీల్డ్ రియోస్ కన్సార్షియమ్‌కు మాస్టర్ ప్లానింగ్ బాధ్యతలు అప్పగించారు. జలమండలికి కేటాయించి ఉన్న గోదావరి జలాలు 20 టీఎంసీల్లో 1.75 టీఎంసీ తాగునీటికి..2.5 టీఎంసీలను మూసీ పునరుద్ధరణ కోసం వినియోగిస్తారు. 365 రోజులు మూసీలో నీళ్ల ప్రవహిస్తూ ఉండేలా గోదావరి జలాలను వాడుకుంటారు. 55 కిలోమీటర్ల పొడవునా 9 కొత్త వంతెనలు, 3 బ్యారేజీలు నిర్మిస్తారు. ఇప్పటికే ఉన్న 5 వంతెనలను పునరుద్ధరిస్తారు.

# దద్దరిల్లిన దుబాయ్

## 13వ రోజు యుద్ధం మరింత ఉద్రిక్తం

- పేలుళ్లతో కకావికలైన పశ్చిమాసియా ఆర్థిక కేంద్రం
- వరుసగా బాంబు పేలుళ్లతో దట్టమైన పొగలు
- ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ప్రాణాలకు ముప్పు?
- ఖమెనీ సజీవంగానే ఉన్నప్పటికీ తీవ్రంగా గాయపడి ఉంటారు : అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- శాంతి దౌత్యం కోసం భారత్ వైపు చూస్తున్న యుఎఇ, ఇరాన్
- ఇరాక్‌లో కూలిన అమెరికా విమానం, నలుగురు మృతి
- నాలుగు విమానాలను కోల్పోయిన అమెరికా
- టెహ్రాన్‌లో పేలుడు



**వుదయం డెస్క్, మార్చి 13 :** మధ్య ప్రాచ్య ఆర్థిక కేంద్రంగా ఉన్న దుబాయ్‌లోని భవనాలను కుదిపేస్తూ శుక్రవారం పలు ప్రాంతాలలో పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దీనితో నగర నడిబొడ్డు ప్రాంతం నుంచి దట్టమైన పొగలు వెలువడ్డాయని ఎఎఫ్‌పి వార్తా సంస్థ విలేకరి వెల్లడించారు. తొలి పేలుడు సమయంలో ఘటనా స్థలి దగ్గర ఉన్న ఎఎఫ్‌పి విలేకరి మాట్లాడుతూ, ఆ పేలుడు దగ్గర ఉన్న భవనాలను కుదిపివేసేంత శక్తిమంతమైందని పేర్కొన్నారు. మరి కొద్ది సేపట్లోనే భారీ పేలుడు ఒకటి చోటు చేసుకుందని చెప్పారు. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకొని ఉన్నట్టు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లోకి వచ్చాయి. దూసుకువస్తున్న డ్రోన్లను, క్షిపణులను అడ్డుకునే చర్య ఫలితంగా ఏర్పడిన శిథిలాలు, మధ్య దుబాయ్‌లోని ఒక భవనం వెలుపల ఒక చిన్న సంఘటనకు దారితీశాయని దుబాయ్ మీడియా కార్యాలయం తెలిపింది. విజయవంతంగా క్షిపణులను అడ్డుకోవడం నుంచి వచ్చిన శిథిలాలు సెంట్రల్ దుబాయ్‌లోని ఒక భవనం ముఖభాగంలో ఒక చిన్న సంఘటనకు కారణమయ్యాయని అధికారులు ధృవీకరిస్తున్నారు. ఎవరికీ గాయాలు కాలేదని తెలుస్తోంది అని దుబాయ్ మీడియా ఆఫీస్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న విస్తృత ప్రాంతీయ సంఘర్షణకు సంబంధించిన దాడుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించిన నేపథ్యంలో, గురువారం నాడు నగరంలోని ఆర్థిక కేంద్రానికి సమీపంలో ఒక డ్రోన్ కూలిపోయింది; దీంతో ఆ ప్రాంతంలోని పలు సంస్థలు ముందు జాగ్రత్త చర్యగా తమ ఉద్యోగులను అక్కడి నుండి తరలించాయి. మధ్య ప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్‌కు ఆపాదించిన వరుస దాడులను ఎదుర్కొంటోంది; దుబాయ్‌లోని పలు కీలక ప్రాంతాలు ఈ దాడులకు గురైనట్లు సమాచారం.

## రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్రంగూడ

పర్యావరణ, అటవీశాఖ అధికారిక ఉత్తర్వులు

అక్కడ మరో భారీ అర్బన్ పార్క్ ఏర్పాటుకు కసరత్తు



2

# మేము ఎప్పుడూ జనంలోనే



## దోపిడీ ఉన్నంతకాలం మావోయిజం ఉంటుంది

- ఆపరేషన్ కగార్ మా ముందు చిన్న విషయం
- గెరిల్ల ఎత్తుగడుల ముందు ఏదీ పని చేయదు
- పార్టీ తప్పుడు నిర్ణయాలతోనే ఈ పరిస్థితి
- మావోయిజాన్ని విస్తరించలేక పోయాం
- ప్రాణాలకు భయపడి మేం పోలీసులకు లొంగిపోలేదు
- కగార్‌కు ముందు అనేక ఆపరేషన్లలో అడవిలో ఉన్నాం
- మా కార్యకర్తలను సమన్వయం చేసుకునేందుకు బయటికి వస్తే అరెస్ట్ చేశారు
- సమాజంలో దోపిడి పూర్తి పోలేదు
- అది ఉన్నంత కాలం మావోయిజం ఉంటుంది
- హిడ్మాది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్
- బస్వరాజుకు కోల్పోవడం బాధించింది
- 2023 తర్వాత గణపతిని చూడలేదు
- మావోయిస్ట్ మాజీ అగ్రనేతలు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి




3

## సిఇసి తొలిగింపుకి ఉభయ సభల్లోనూ ప్రతిపక్షం నోటీసు



3

## ఒమన్‌పై డ్రోన్ దాడి ఇద్దరు భారతీయుల మృతి



## ఉమ్మడి ఎపి మాజీ డిజిపి దొర మృతి

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం):** వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతంగా హింసను అరికట్టేందుకు గణనీయ కృషి చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర...

మిగతా 2లో...

# గ్యాస్ కొరత లేదు

## పుకార్లు నమ్మొద్దు



- ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు
- అన్ని జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు
- జిల్లాకో సమన్వయ కమిటీ
- జిల్లా కలెక్టర్లు పరిస్థితిని ప్రతిరోజు సమీక్షించాలి
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అసత్య ప్రచారానికి తెరదించి... గ్యాస్ బ్లాక్ మార్కెట్ కు తరలకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్‌పిజి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌పిజి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. ఇలాంటి గందరగోళం ఏర్పడడంతోనే రోజు వారీగా 72 శాతం బుకింగ్స్..

మిగతా 2లో...

## ఆర్టిసి సిబ్బంది సమ్మె నోటీసు

రెండు వారాల్లో సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. తమ డిమాండ్లను తీర్చాలంటూ ఆర్టీసీ జేఏసీ నేతలు రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేశారు. ఫిట్‌మెంట్, ప్రభుత్వంలో విలీనం, పెండింగ్ బకాయిలు, ఆంక్షలు ఎత్తివేయాలంటూ పలు డిమాండ్లు చేశారు. ఈ మేరకు జేఏసీ నాయకులు శుక్రవారం ఆర్టీసీ ఎండీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్నకు, కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. మొత్తం 31 డిమాండ్లతో ఈ సమ్మె నోటీసును సమర్పించినట్లు జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో...

మిగతా 2లో...

# బ్యాంకులకు భారీ టోకరా

## బీఎన్ఆర్ ఇన్‌ఫ్రా , ఎలైట్ ఇన్‌ఫ్రా ఆస్తులు జప్తు

ఎస్ బీ ఐకి రూ. 8.20 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు రూ. 26.86 కోట్ల నష్టం



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** నకిలీ పత్రాలతో బ్యాంక్ రుణాలు పొంది మోసాలకు పాల్పడిన బీఎన్ఆర్ ఇన్ఫ్రా, ఎలైట్ ఇన్ఫ్రా సంస్థలకు ఈడీ షాకిచ్చింది. ఆ సంస్థలకు చెందిన ఆస్తులను హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఈడీ అధికారులు శుక్రవారం జప్తు చేశారు. రెండు సంస్థలు రూ. 35.05కోట్ల మోసాలకు పాల్పడ్డట్టు వెల్లడించారు. జప్తు చేసిన ఆస్తులు బీఎన్ఆర్ ఇన్ఫ్రా నిర్వహకులు బీరెడ్డి నరసింహారెడ్డి, కంఫార్ట్ సెక్యూరిటీ లిమిటెడ్ డైరక్టర్ అనిల్ బెనిప్రసాద్ అగర్వాల్‌లకు చెందినట్లుగా తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి సుమారు రూ.8.20 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు రూ.26.86 కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఈడి అధికారులు వెల్లడించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా చూపెట్టడం, వివాదాస్పద భూములను బ్యాంక్ గ్యారెంటిలుగా సమర్పించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఎస్‌బీఐ నుంచి రూ.1 కోటి విలువైన 'బ్యాంక్ గ్యారెంటీ'ని పొందే ఉద్దేశంతో, నిందితులకు కంఫర్ట్ సెక్యూరిటి లిమిటెడ్ ( డైరెక్టర్ అనిల్ బెనిప్రసాద్ అగర్వాల్ )కు మధ్య నకిలీ ఒప్పందం సృష్టించి మోసాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. మోసపూరితంగా పొందిన రుణాలను దారి మళ్ళించి ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు.

## సినిమా టిక్కెట్ ధరల పెంపుపై పాత విధానమే



90 రోజుల ముందు జివో పద్ధతిపై 'సుప్రీం' స్టే

అప్పటికప్పుడు రేట్లు పెంచుకునేందుకు మళ్లీ అవకాశం?

3



## జాతీయ స్థాయిలో నెలసరి సెలవు విధానం మహిళలకు మేలు చేయదు

3

వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయవచ్చు మూసవిధానం మంచిది కాదు

ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కిస్తూ సుప్రీం కోర్టు వ్యాఖ్య

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టండి

- దర్యాప్తు సంస్థలకు విచారణ ఆదేశించండి
- అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- తెలంగాణలో విచారణ సంస్థలు, పోలీసులు అధికార పార్టీకి అండగా నిలిచారు
- కేంద్ర హోం, ఆర్థిక శాఖల మంత్రులకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో కొనసాగుతోన్న విచారణ సంస్థలు, పోలీసు అధికారులను నమ్మే పరిస్థితి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో దిగజారిన పరిస్థితులను గాడిలో తీసుకురావాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను.. కేటీఆర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర తాజా పరిస్థితులను వివరిస్తూ శుక్రవారం హోంశాఖ మంత్రికి లేఖ రాశారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీ పైన నమోదైన కేసులు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సాక్ష్యాధారాలను తారుమారు చేసిందని ఆరోపించారు. సేకరించిన సాక్ష్యాధారాలు పోయాయి అని ప్రభుత్వ అధికారులు కోర్టులో చెప్పడం దారుణమన్నారు.

మిగతా 2లో...

# ఇండియాయే శరణ్యం : ఇరాన్, యుఎఇ

**వుదయం డెస్క్, మార్చి 13 :** ఇరాన్, యుఎస్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం 13వ రోజులోకి ప్రవేశించింది. ఆ ప్రాంత వ్యాప్తంగా డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పేలుళ్లు, విధ్వంసం మౌలిక సదుపాయాలను ఛిన్నాభిన్నం చేసి, పశ్చిమాసియాను హద్దుల అంచుకు తీసుకువెడుతున్నాయి. తొందరలోనే సంఘర్షణ నిలిచిపోకపోతే, అది ప్రపంచ ఆర్థిక, మానవీయ పరిణామాలకు దారి తీయగలదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సంక్షోభం నడుమ, శాంతిని ప్రోత్సహిస్తూ, యుద్ధం చేస్తున్న రెండు పార్టీల మధ్య మధ్యవర్తిత్వం చేయగల సామర్థ్యం ఉన్న కీలక దేశంగా భారత్ అవతరించింది.

సంభావ్య శాంతిదూతగా భారత్‌ను చూస్తున్న యుఎఇ ఇటీవలే యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ నుంచి వెలువడిన ప్రకటనలు ఈ సంఘర్షణలో భారత్ ప్రత్యేక స్థానాన్ని పట్టి చూపుతోంది. భారత్ అటు ఇరాన్‌తోనూ, ఇటు యుఎస్– ఇజ్రాయెల్‌తోనూ బలమైన సంబంధాలను భారత్ కలిగి ఉందని యుఎఇ మాజీ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా సహా పలువురు యుఎఇ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి ఒక్క ఫోన్ కాల్, ఈ సంఘర్షణను నిలవరించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో భారత్‌కు గల గౌరవం, ప్రభావాన్ని వారు ఉదహరిస్తున్నారు. అలాగే, ఈ ప్రాంతంలో భారతదేశ దౌత్యపరమైన ప్రభావాన్ని బలోపేతం చేస్తూ, తమ భౌగోళిక ప్రాంతాన్ని ఏ దేశానికి వ్యతిరేకంగానూ దాడులు చేయడానికి ఉపయోగించడాన్ని తాము అంగీకరించమని యుఎఇ నొక్కి చెప్పింది.

### భారత్ సమతుల పాత్రను గుర్తించిన ఇరాన్..

ఈ సంఘర్షణ సందర్భంగా భారత్ అనుసరిస్తున్న నిర్మాణాత్మక, సమతుల వైఖరిని ఇరాన్...

మిగతా 2లో...

